జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 26 ఏప్రిల్ 2025 www.prajajyothinews.com పేజీలు :10



# ' ఇలా ' వచ్చారు.... అలా వివరించారు...!

## సామాన్యులకు భూ భారతి అర్థమయ్యేలా వివరించిన జిల్లా కలెక్టర్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 25,( ప్రజాజ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంపై సామాన్యులకు అర్థమయ్యేలా... ఒక మాస్టారు పిల్లవాడికి చదువు చెప్పినట్టుగా బ్లాక్ బోర్డ్ పై వివరిస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గంలో పలు గ్రామాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమె వివరిస్తున్న తీరుకి వేదిక పైనున్న ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు ఇతర అధికారులతో పాటు, సదస్సుకు హాజరైన ప్రజలు ఆసక్తితో తిలకించారు.




# సమస్యలే లేని భూమి హక్కుల కోసమే

# భూ భారతి

**సాగులో వున్న ప్రతి రైతుకు భూమి పై హక్కు కోసం ప్రభుత్వం కృషి ధరణి తప్పులను సరిచేసి రైతుకు న్యాయం చేస్తుంది భూ భారతి**

- పల గ్రామాల్లో అవగాహన సదస్సులో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్
- పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 25,(ప్రజాజ్యోతి):** సాగులో ఉన్న ప్రతి రైతుకు భూమిపై హక్కు కల్పించాలన్న ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )అన్నారు .భూభారతి చట్టం( భూమి హక్కుల చట్టం -2025) పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడ మండల కేంద్రంలో భూ భారతిపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిలతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగాహా జరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధరణిలో ఉన్న భూ సమస్యలన్నిం టిని గమనించి ధరణిని పక్కనపెట్టి ధరణి స్థానం లో కొత్త చట్టాన్ని తీసుకు రావాలని భూ భారతి చట్టాన్ని తీసుకు వచ్చిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున చారిత్రాత్మక భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చినట్లు తెలిపారు. దీంతో తమ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని




నిరూపించుకుంది అని అన్నారు.ధరణిలో అనేక లోటుపాట్లు ఉన్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టం తీసుకురావాలన్న ఉద్దేశంతో పలువురు మేధావులు, రైతులు, రైతు సంఘాలు అందరితో చర్చిం



# నైపుణ్యం కలిగిన ఖైదీలకు అవకాశాల మేరకు ఉపాధి కల్పించండి

- -రాష్ట్రమానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ జస్టిస్ డాక్టర్ షమీం అక్తర్
- -జిల్లా జైలు పరిశీలన, సౌకర్యాలపై ఖైదీల నుంచి ఆరా..!
- - జైలు లో వసతులు, అధికారుల తీరుపై సంతృప్తి

# రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన:ఎస్పీ శరత్ చంద్ర పవర్

**పాదాచారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలి**

**త్వరితగతిన రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలి**

**చిట్యాల ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి)బీ**చిట్యాల పట్టణంలో జాతీయ రహదారిపై నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ పనులను ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల కై పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి పై నిర్మిస్తున్న ఫ్లైఓవర్ వద్ద పనులను పరిశీలించి రహదారి పైన వచ్చే వాహనదారులకు పాదచారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా సులువుగా వెళ్ళే విధంగా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని




# భూముల భద్రతకు, భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూ భారతి చట్టం

- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్
- భూదార్ కార్డుల పంపిణీ, ప్రతి పట్టాపై భూమి సర్వే మ్యాప్
- ప్రతి ఏటా డిసెంబర్ లో రికార్డుల సవరణ
- అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠి

**దామరచర్ల, ఏప్రిల్ 25,( ప్రజాజ్యోతి ):** రాష్ట్రంలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన భూ సమస్యలను పరిష్కరించేందుకు, భూములకు భద్రత కల్పించేందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది అన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన భూభారతి చట్టం పై అవగాహన సదస్సులో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిలతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సం



## తెలంగాణ పాల రైతు సంఘం రాష్ట్ర కమిటీ కన్వీనర్‌గా మంగ నరసింహులు, కో-కన్వీనర్‌గా పెసరకాయల జంగారెడ్డి ఎన్నిక



మంగ నర్సింలు పెసరకాయల జంగారెడ్డి

**ఆలేరు, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** తెలంగాణ పాడి రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ గా ఆలేరు పట్టణానికి చెందిన మంగ నరసింహులు(యాదాద్రి భువనగిరి జిల్లా), కో కన్వీనర్ గా పెసరకాయల(రంగారెడ్డి జిల్లా) జంగారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం ఆలేర్ పట్టణంలో జరిగిన పాడి రైతు సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం సందర్భంగా నూతన కమిటీ ఎన్నిక జరిగింది. కమిటీ సభ్యులుగా ఈ క్రింది సభ్యులుగాజి. కృష్ణారెడ్డి (నాగర్ కర్నూల్), ఎం. పరమేశ్వర చారి (వనపర్తి), సిహెచ్. తిరుపతిరెడ్డి (సిద్దిపేట), కాటిరాల తిరుపతిరావు (కొత్తగూడెం), పుచ్చకాయల కృష్ణారెడ్డి (వరంగల్), బొబ్బిలి సుధాకర్ రెడ్డి (నల్లగొండ), బి. మధుసూదన్ రెడ్డి, బి. మహేందర్ రెడ్డి (రంగారెడ్డి), సంధిల్ల భాస్కర్, ఏదునూరి మల్లేష్ (యాదాద్రి భువనగిరి), వాసిరెడ్డి ప్రసాద్ (ఖమ్మం) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగ నరసింహులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాడి రైతులను ఐక్యంగా చేర్చి, ప్రభుత్వ రంగంలోని డైరీల బలోపేతానికి, ఆస్తుల పరిరక్షణకు నిబద్ధంగా పనిచేస్తాను అని తెలిపారు.

## రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన:ఎస్పీ శరత్ చంద్ర పవర్

**పాదాచారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలి**

**త్వరితగతిన రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలి**



**చిట్యాల ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి)బీ**చిట్యాల పట్టణంలో జాతీయ రహదారిపై నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ పనులను ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల కై పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి పై నిర్మిస్తున్న ఫ్లైఓవర్ వద్ద పనులను పరిశీలించి రహదారి పైన వచ్చే వాహనదారులకు పాదచారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా సులువుగా వెళ్ళే విధంగా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. పనులను వేగ వంతంగా పూర్తి చేయాలని ఎన్ హెచ్ ఎ ఐ, మునిసిపల్ అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఎస్పీ వెంట నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,చిట్యాల సీఐ నాగరాజు,ఎస్. ఐ ధర్మ తదితరులున్నారు.

## ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం.



**మునగాల ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):-**ఏప్రిల్ 25 ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రపంచ మలేరియా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ 2030 వరకు మలేరియా నిర్మూలన దిశగా మనమందరం పనిచేయాలని పిలుపునిచ్చారు. దోమ పుట్టకూడదు మరియు దోమ కుట్టకూడదు అనే నినాదంతో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే దినోత్సవాన్ని పాటించాలని సిబ్బందికి తెలిపారు. ఏదైనా జ్వరం వచ్చినచో వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి. భాస్కర్ రాజు, సూపర్వైజర్ బి. జయమ్మ, నర్సింగ్ ఆఫీసర్ సునీత, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, ల్యాబ్ టెక్నీషియన్ ఫణీంద్ర, ఏఎన్ఎంలు కే. పద్మ, బి. పద్మ, ఆశాలు జ్యోతి,రమణ, భాగ్య లు పాల్గొన్నారు.

# నైపుణ్యం కలిగిన ఖైదీలకు అవకాశాల మేరకు ఉపాధి కల్పించండి

**-రాష్ట్రమానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ జస్టిస్ డాక్టర్ షమీం అక్తర్**

**-జిల్లా జైలు పరిశీలన, సౌకర్యాలపై ఖైదీల నుంచి ఆరా..!**

**- జైలు లో వసతులు, అధికారుల తీరుపై సంతృప్తి**





**నల్గొండ ఏప్రిల్ 25,(ప్రజాజ్యోతి ప్రతినిధి):** క్షణికావేశంలో... బలహీన క్షణాలలో తెలిసి తెలియక నేరాలు చేసి జైలు పాలైన ఖైదీలలో నైపుణ్యం కలిగిన వారికి ఉపాధి కల్పించాలని కోరారు రాష్ట్ర మానవ హక్కుల చైర్ పర్సన్ జస్టిస్ డాక్టర్ షమీం అక్తర్, ఒకరోజు జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా జైలును సందర్శించారు. జిల్లా జైలులో ఖైదీలకు అన్ని వసతులతో పాటు, జైలు పరిశుభ్రంగా ఉందన్నారు. జైలులోని అన్ని బ్యారక్స్ ను, వంటగదిని, ఖైదీలకు పెట్టే ఆహార పదార్థాలను, భోజనాన్ని అన్నిటిని పరిశీలించారు. అంతేకాక ఖైదీలతో మాట్లాడి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలు బయట మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా జైలులో సుమారు 177 మంది ఖైదీలు ఉన్నారని, అందులో 21 మంది మహిళా ఖైదీలు ఉన్నట్లు తెలిపారు. జైలులో సౌకర్యాలన్నీపరిశీలించడం జరిగిందని, అన్ని బ్యారక్స్ పరిశీలించానని, అధికారుల ప్రవర్తన, సౌకర్యాలు, తదితర వివరాలగురించి ఖైదీలతో మాట్లాడి తెలుసుకోవడం జరిగిందన్నారు. జిల్లా జైలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా, నిబంధనల ప్రకారం ఖైదీలకు అన్ని సౌకర్యాలుకల్పిస్తున్నారని, ముఖ్యంగా ఖైదీలకు భోజనం, ఇతర సౌకర్యాలు బాగున్నాయని, వంటగది బాగుందని ,జైలులోఎలాంటి ఇబ్బందులు లేవని చెప్పారు. ఖైదీల నుండి ఎలాంటి ఫిర్యాదులు లేవని తెలిపారు. ఖైదీలలో కొంతమంది నైపుణ్యం కలిగిన వారు ఉన్నారని వారికి నిబంధనల మేరకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే కుటుంబం కు చేయూత అందించిన వారమవుతామని అన్నారు. నియమ ,నిబంధనల ప్రకారం జిల్లా జైలు ను బాగానిర్వహిస్తుండడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ కు జిల్లా జైలు సూపరింటెండెంట్ ప్రమోద్ జైలులో ఖైదీల వివరాలు ,సౌకర్యాలు, ఏర్పాట్లు, తదితర వివరాలనుతెలియజేశారు. ఖైదీల సంక్షేమంలో భాగంగా వారి కోసం చేపట్టే కార్యక్రమాలను వివరించారు .జిల్లా జైలర్ బాలకృష్ణ ఉన్నారు. అంతకుముందు ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ కు నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్, డిఎస్పి శివరామిరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు పూల మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో ధాన్యం కొనుగోలు, ప్రభుత్వ ఆసుపత్రులద్వారా అందిస్తున్న సేవలు, సంక్షేమ హాస్టల్ల ద్వారా అందిస్తున్న సేవలు, ఇతర కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి : ఎంఏ ఇక్బాల్

**- ఉగ్రవాది దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న సిపిఎం నాయకులు**



**ఆలేరు, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):**జమ్మూ కాశ్మీర్ పహల్గాం ప్రాంతంలో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ ఆలేరు బస్టాండ్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉగ్రవాద దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ పహల్గాం దాడి మానవత్వంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ఉగ్రవాదానికి మతమూ, జాతీ ఉండవని, ప్రపంచంలో ఏ రూపంలో ఉన్నా అది మానవాళికి ముప్పుగా మారుతుందని అన్నారు. దేశంలోని శాంతి భద్రతలను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడమే ఈ దాడికి కారణమని ఆయన విమర్శించారు. దాడిలో 23 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని, దాడి జరిగిన తర్వాత కేంద్రం అత్యవసర సమావేశాలు నిర్వహించడం విడ్డూరమని పేర్కొన్నారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించడంతోపాటు, దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల కుటుంబాలకు కేంద్రం తగిన ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. దేశంలోని మతాల మధ్య, జాతుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు దేశంలోనే కొన్ని శక్తులు, దేశం బయట నుంచి కుట్రలు చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశభక్తులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యతకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో పాడి రైతుల జిల్లా నాయకులు మంగ నరసింహులు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మురిగాడి చంద్రశేఖర్, సిపిఎం మండల నాయకులు సూదగాని సత్యరాజయ్య, ఘనగాని మల్లేశం, పిక్క గణేష్, చెక్క పరశురాములు, కాసుల నరేష్, మోరిగాడి లక్ష్మణ్, అబ్దుల్ మతిన్, మొరిగాడి అశోక్, బర్ల సిద్ధులు, ఎండి అమీర్, ఘనగాని రాజు, చౌడబోయిన యాదగిరి, మాదాని నవీన్, ఎండి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ రజతోత్సవ వేడుకలకు తరలి రావాలి:ఆలేరు మండలం నుండి రెండు వేల మంది తరలింపు

**- విలేకరులతో మాట్లాడుతున్న బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్**


**ఆలేరు, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** ఈనెల 27న జరగబోయే %దీ=ూ% పార్టీ రజతోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ఆలేరు మండలంలోని అన్ని గ్రామాల నుండి దాదాపు రెండు వేల మందిని తరలించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆలేరు పట్టణంలోని రహదారి బంగ్లాలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల వారీగా ఇన్‌ఛార్జీలను నియమించి సమన్వయంతో కార్యకర్తలను సభకు తరలించేందుకు ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. రాష్ట్ర నాయకుడు కేసీఆర్ గారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సభ విజయవంతం కావడానికి మండల స్థాయిలో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి రచ్చ రాం నర్సయ్య, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు బక్క రాంప్రసాద్, మందనపల్లి మాజీ సర్పంచ్ కోటగిరి పాండరి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరు కొప్పుల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని అమలు చేసి పేదలకు న్యాయం చేయాలి: కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి డిమాండ్

- ర్యాలీగా బయలుదేరిన బిజెపి పార్టీ శ్రేణులు
- తహసిల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి పార్టీ నాయకులు



**ఆలేరు, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును తక్షణమే అమలు చేసి పేద ప్రజలకు న్యాయం చేయాలని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆలేరు పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో రైతన్నలతో కలిసి కనకదుర్గ దేవాలయం నుండి ఆలేరు మండల తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయ ఎదుట ధర్నా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు చట్టం వల్ల ముస్లింల నాయకులకే లాభం చేకూరుతోందని, పేద ముస్లింలకు అసలు ఉపయోగం లేకుండా పోతుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో వక్ఫ్ చట్ట సవరణ జరిగి, పేద ముస్లింలకు ప్రయోజనం కలిగేలా మార్పులు చేసినట్టు తెలిపారు. పూర్వ కాలం నుండి సాగు చేస్తున్న భూములు వక్ఫ్ బోర్డులో చేరిపోవడంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డును రద్దు చేయడం కాకుండా కేవలం సవరణలు మాత్రమే జరిగాయని, దీనివల్ల వాస్తవంగా రైతులు, పేద ముస్లింలకు అన్యాయం జరగకుండా చూస్తామని చెప్పారు. దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని పేర్కొన్నారు. మండల తహసిల్దార్ అంజిరెడ్డికి వినతిపత్రం సమర్పించి వక్ఫ్ భూములతో ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మండల, పట్టణ బీజేపీ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, నంద గంగేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు భోగ శ్రీనివాస్, వడ్డేమాన్ నరేందర్, ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి తునీకి దశరథ, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటీకారి కృష్ణ, జిల్లా నాయకులు ఐడియా శ్రీనివాస్, శంకర్, మహిళ మోర్చా అధ్యక్షురాలు అర్చన, కళ్లెం యాదగిరి, బైరి మహేందర్ గౌడ్, శేషత్వం అమరేందర్, వడ్డేపల్లి కిషన్, మైదం రాంప్రసాద్, మిట్టపల్లి భాస్కర్, నరసింహారెడ్డి, కంతి రవి, ముదిగొండ సత్యనారాయణ, సుక్కరాజు శ్యామల, శ్రీకాంత్, సారయ్య, ఎలుగుల వెంకటేష్, కృష్ణమూర్తి, జి పరుశురాం, అజయ్, చింతకింది భాస్కర్, రైతులు ఎండి భాష, దూడల లక్ష్మణ్, భూచక్రం కూరెళ్ళ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూముల భద్రతకు, భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూ భారతి చట్టం

- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్
- భూదార్ కార్డుల పంపిణీ, ప్రతి పట్టాపై భూమి సర్వే మ్యాప్
- ప్రతి ఏటా డిసెంబర్ లో రికార్డుల సవరణ
- అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠి







**దామరచర్ల, ఏప్రిల్ 25,( ప్రజాజ్యోతి ):** రాష్ట్రంలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన భూ సమస్యలను పరిష్కరించేందుకు, భూములకు భద్రత కల్పించేందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది అన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన భూభారతి చట్టం పై అవగాహన సదస్సులో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిలతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి ద్వారా ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారన్నారు. పట్టాలు కాక ఏళ్ల తరబడి నిరీక్షించి అనేక సంక్షేమ పథకాలకు రైతులు దూరమయ్యారని అన్నారు. రైతుల బాధలు తొలగించేందుకు రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం మేధావులతో మధనం చేసి, వందేళ్లకు పనికొచ్చే ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారులు నేరుగా వచ్చి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వంలోకి వచ్చి ఏడాదిలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చిందన్నారు. రైతు సంక్షేమం కోసం కృషి చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్సే అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ భూభారతి చట్టంలో అనేక వెసులుబాట్లు ఉన్నాయన్నారు. ప్రతి భూమి యొక్క వివరాలు ఆన్లైన్లో నిక్షిప్తమై ఉంటాయన్నారు. ప్రతి రైతు నుండి దరఖాస్తు స్వీకరించిన వెంటనే క్షేత్రస్థాయిలో సర్వే జరిపి, భూమి యొక్క పట్టాపైనే మ్యాప్ ముద్రించడం జరుగుతుందన్నారు. తప్పు ఒప్పులపై అప్పీలు చేసుకునే అవకాశం భూభారతిలో ఉందన్నారు. మ్యూటేషన్ కు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేకపోగా, దరఖాస్తు చేసుకున్న 31 రోజుల్లో ఆటోమెటిక్ గా మ్యుటేషన్ అవుతుందన్నారు. భూభారతి చట్టంపై ప్రతి ఒక్క రైతు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, తహసిల్దార్ జవహర్ లాల్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి, వీర్లపాలెం లిఫ్ట్ చైర్మన్ మామిడి వెంకన్న యాదవ్, కోటిరెడ్డి, దామరచర్ల తాజా మాజీ సర్పంచ్ బంటు కిరణ్, లక్ష్మీనరసింహస్వామి దేవాలయ చైర్మన్ పొదిల శ్రీనివాస్, బత్తుల శ్రీను, దుర్గ, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# చిన్ని గుండె పదిలం..

## గుండె ఆపరేషనకి సహకరించిన పార్వతి పుత్రులు..

## చేయూత అందిస్తున్న పార్వతి పుత్ర హెల్పింగ్ హాండ్స్..

**దేవరకొండ, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి )** నేరడుగొమ్ము మండలం పందిరి ఎండు తండాకు చెందిన నేనావత్ సురేష్ కి మూడు నెలల బాబు, ఆ బాబు కి గుండె కి సంబంధించిన జబ్బు రావడం తో బంజారా హిల్స్ లోని రైన్ బో హాస్పిటల్ కి వెలితే గుండె ఆపరేషన్ చేయాలని డాక్టర్లు చెప్పి ఆరు లక్షల దాకా ఖర్చు అవుతుంది అని తెలిపారు, అతను కూలీ పని చేసుకుంటు జీవనం కొనసాగిస్తున్నాడు. బాబు ఆపరేషను కొరకు కొంత డబ్బులు జమ చేసుకొని ఆపరేషన్ చేపించడం జరిగింది. కానీ నెల నెల చెకప్ మరియు మందులు తెచ్చుకోవడానికి కూడా డబ్బులు లేక దీన పరిస్తితులలో పార్వతి పుత్ర హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ గురించి తెలుసుకొని వారిని కలిసి మా బాబుకి కొంత సహాయం కావాలని కోరడంతో, వెంటనే హెల్పింగ్ హ్యాండ్స్ వారు స్పందించి వారి గ్రామానికి వెళ్ళి వారిని పరమర్శించి బాబుకి ఒక నెల రోజులకి హాస్పిటల్ చెకప్ మరియు మందులకు సరిపడ డబ్బులు అందించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు వంగాల హరీష్ చారి,నరేష్,అంజి నాయక్,ఫౌండేషన్ సభ్యులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడేను విజయవంతం చేయాలి

## బిఆర్ఎస్కెవి నియోజకవర్గ అధ్యక్షుడు గౌడ్ చర్ల సత్యనారాయణ



**తుంగతుర్తి, ఏప్రిల్ 25,(ప్రజా జ్యోతి):** మేడే ఉత్సవాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా కార్మికులు, కర్షకులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని భారత రాష్ట్ర సమితి ట్రేడ్ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌడ్ చర్ల సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్మిక సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు.కార్మిక, కర్షకుల హక్కుల సాధన కోసం లాల్ జెండా పోరాటాన్ని గుర్తు చేసుకునే రోజు మేడే అన్నారు.ప్రపంచ కార్మిక దినోత్సవం గా మేడే ను రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు కర్షకులు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు ప్రతి గ్రామంలో హాజరై జెండాలను ఎగురవేసి పండగ వాతావరణాన్ని సృష్టించాలని, కార్మికులకు, కర్షకులకు, అభిమానులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గాజుల యాదగిరి, బద్రు, ఈరు, సుమన్, వినోద్, లచ్చు, వీరు, కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కేంద్రాల్లో కాంటాలు వేగవంతం చేయాలి

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య



**తుంగతుర్తి,ఏప్రిల్ 25, (ప్రజా జ్యోతి)** ఐకెపి కేంద్రాల్లో ధాన్యం కాంటాలు వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...అధికారులు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచి వారం రోజులు పైగా అవుతున్న ఇప్పటికి కొన్ని కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయడం లేదని అన్నారు. దీనివల్ల రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పోసి ఎదురుచూస్తున్నారని అన్నారు. ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌరసర్ఫరాల మంత్రివర్యులు సమీక్షా నిర్వహించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేసే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలు సక్రమంగా రావటం లేదని అన్నారు. ఒకవైపు ఆకాశం మేఘావృతం ఉండడంతో పాటు గాలి దుమారాలు రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాల్లో వేగవంతం చేసి ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత లారీల ద్వారా మిల్లులకు పంపించాలని అన్నారు. ఇంకా సన్న ధాన్యం కేంద్రాల్లో కాంటాలు ప్రారంభించి బోనస్ ఇస్తారా ఇవ్వరా అనేది స్పష్టంగా చెప్పి రైతుల్లో అనుమానం పోగొట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నాయకులు గునిగంటి యాదగిరి, గోపగాని శ్రీనివాస్,గోపగాని వెంకన్న పాల్గొన్నారు.

## కోదాడ-జడ్చర్ల హైవేపై యాక్సిడెంట్.. ఒకరి మృతి



**మల్లెపల్లి, ఏప్రిల్ 25,(ప్రజాజ్యోతి)** గొండమల్లేపల్లి మండలం చిన్నఅడిశర్లపల్లి సమీపంలో కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో ప్రమాదం జరిగింది. ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఆర్టీసీ బస్సు బైక్ను ఢీ కొట్టిన ఘటనలో బైక్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడి వివరాలు వంగాల లవయ్య తండ్రి పద్మాచారి గ్రామం అనుముల మండలం అను ఇతను తన బంధువుల ఇంటికి దేవరకొండకు వెళ్లి బంధువులను కలిసి తిరిగి తన స్వగ్రామం తన బైక్ పై వెళ్తుండంగా మార్గమధ్యలో సంజీవని ట్రస్ట్ చిన్న అడిశర్ల పల్లి గ్రామ శివారుకు చేరుకున్న సమయంలో ఎదురుగా సాగర్ వైపు నుండి వస్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సు నెంబర్ ఏపీ 40 జడ్ 0166 గల డ్రైవర్ బస్సును అతివేగంగా అజాగ్రత్తగా నడిపి అదుపు చేయలేక ఎదురుగా ఎదురుగా వస్తున్న లవయ్యకు ఢీకొట్టడంతో లవయ్య అక్కడికక్కడే మృతి చెందారు. తన భార్య వంగాల మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఘటన స్థలాన్ని పరిశీలించి తగు విచారణ జరుగుచున్నది అని మల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి తెలిపారు.

## మేడే ను విజయవంతం చేయాలి

### -సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకట రెడ్డి



**హుజూర్ నగర్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** మే 01 న జరుగు అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి కోరారు. పట్టణంలోని 14 వ వార్డు నాలుగో శాఖ నందు ఇందిరాల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా ప్రతి కార్మిక కర్షకులు పార్టీ జెండాలతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .అనంతరం కాశ్మీర్ ఉగ్ర దాడిలో మృతి చెందిన కుటుంబాలకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం శాఖ కార్యదర్శి రేపాకుల వీరస్వామి, రేపాకుల మురళి,పిఎసిఎస్ డైరెక్టర్ ఇందిరాల లక్ష్మి, ఇందిరాల నరసయ్య, రేపాకుల వెంకన్న, నాగలక్ష్మి,యశోద, ఆదిలక్ష్మి, వరలక్ష్మి, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణాపురం ప్రాజెక్టు పనుల్లో నాణ్యత లోపించింది: సీపీఐ



**నాంపల్లి, ఏప్రిల్,25(ప్రజా జ్యోతి):**మండలంలోని లక్ష్మణాపురంలో కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న నీటి పారుదల ప్రాజెక్టు పనుల్లో నాణ్యత లేదని అధికారుల, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో పనుల్లో జాప్యం జరుగుతుందని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆర్ అంజయ్య చారి అన్నారు. శుక్రవారం ప్రాజెక్టు పనుల తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ డిపార్ట్మెంటల్ అధికారులు జేఈ, డిఈ, ఎఈ ల పర్యవేక్షణ లేదని, పనులలో నాణ్యత లేదన్నారు. ముందు తరాల కోసం నిర్మించే ఈ ప్రాజెక్టు పనులు నాణ్యతతో నిర్మించకుండా ,పర్యవేక్షణ లేకుండా పనులు జరుగుతున్నాయని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు ప్రాజెక్టు పనులు పర్యవేక్షణ చేసి అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీరి వెంట సిపిఐ మండల పార్టీ కార్యదర్శి సుదనబోయిన రమేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జనం పాట జగన్, మండల సహాయ కార్యదర్శి ఊరిపాక వెంకటయ్య, నేతాళ్ల రాజు, మండల కార్యవర్గ సభ్యులు కోరే సత్తయ్య, అగ్గిరాజు, దశరథ, గుడ్డేటి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలే లేని భూమి హక్కుల కోసమే భూ భారతి

**సాగులో వున్న ప్రతి రైతుకు భూమి పై హక్కు కోసం ప్రభుత్వం కృషి**

**ధరణి తప్పులను సరిచేసి రైతుకు న్యాయం చేస్తుంది భూ భారతి**

**- పల గ్రామాల్లో అవగాహన సదస్సులో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**- పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**మిర్యాలగూడ, ఏప్రిల్ 25,(ప్రజాజ్యోతి):** సాగులో ఉన్న ప్రతి రైతుకు భూమిపై హక్కు కల్పించాలన్న ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )అన్నారు .భూభారతి చట్టం( భూమి హక్కుల చట్టం -2025) పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడ మండల కేంద్రంలో భూ భారతిపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిలతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధరణిలో ఉన్న భూ సమస్యలన్నిం టిని గమనించి ధరణిని పక్కనపెట్టి ధరణి స్థానం లో కొత్త చట్టాన్ని తీసుకు రావాలని భూ భారతి చట్టాన్ని తీసుకు వచ్చిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున చారిత్రాత్మక భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చినట్లు తెలిపారు. దీంతో తమ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని నిరూపించుకుంది అని అన్నారు.ధరణిలో అనేక లోటుపాట్లు ఉన్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టం తీసుకురావాలన్న ఉద్దేశంతో పలువురు మేధావులు, రైతులు, రైతు సంఘాలు అందరితో చర్చించి ముందుగా కొన్ని మండలాలను పైలట్ మండలాలుగాతీసుకున్నదని, అందులో నల్గొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్, అడవిదేవులపల్లి కూడా ఉండేవని ,అయితే అనంతరం తిరుమలగిరి సాగర్ మండలంలో అన్ని రకాల భూ సమస్యలు ఉన్నందున ఆ మండలాన్ని పైలెట్ మండలం గా తీసుకున్నట్లు తెలిపారు. సాగులో ఉన్న రైతుకి, కబ్జాలో ఉన్న వారికి పట్టా ఇవ్వాలన్న ఉద్దేశంతోనే భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిన హామీల మేరకు అన్నింటిని నెరవేరుస్తున్నదని, ముఖ్యంగా ఇల్లులేని నిరుపేదలకు ఇంటి పట్టాలనివ్వడం,ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ ధరణి స్థానంలో తీకువచ్చిన భూ భారతి చట్టం రైతులకు అన్ని రకాల మేలు కలిగిస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధరణిలో లేని అనేక వెసులుబాట్లు భూ భారతిలోఉన్నాయని, భూములవివరాలన్నింటినీ భూ భారతి లో ఆన్లైన్లో ఉంచే వ్యవస్థ ఉందని తెలిపారు. వై వాటా వివాదాలలో భాగంగా చుట్టూ పక్కల ఉన్న భూములన్నింటిని సర్వే చేసే అవకాశం భూ భారతిలో ఉందని ,అలాగే సంవత్సరంలో రికార్డులను సవరణ చేసే అవకాశం సైతం భూ భారతి కల్పిస్తుందని, ధరణిలో అప్పీల్ వ్యవస్థకు అవకాశం లేకుండెదని, అంతేకాక అనుభవ దారుకి ప్రాధాన్యత లేదని, భూభారతిలోకిందిస్థాయిలో న్యాయం జరగకపోతే పై స్థాయిలో అప్పీలు చేసుకోవచ్చని ,అంతేకాక భూ భారతి చట్టంలో అనుభవదారుకు ప్రాధాన్యత ఉంటుందని ఆమె వెల్లడించారు. రిజిస్ట్రేషన్ ,మ్యుటేషన్ తదితర వాటికి భూ భారతి చట్టంలో రైతు ఎలాంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. భూమి కొనుగోలు చేసిన 30 రోజులలో మ్యుటిషన్ కాకపోతే 31వ రోజు ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందన్నారు.రికార్డులను సరిచేసె అధికారం ఆర్డీవో కు ఉందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న రెవెన్యూ గ్రామ పరిధిలో భూముల వివరాలన్నింటినీ రైతులందరికీ కనిపించే విధంగా ప్రదర్శించడం జరుగుతుందని, వీటి ద్వారా ఏవైనాసవరణలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్,తహసిల్దారు హరిబాబు లు భూ భారతి చట్టంపైఅవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తమ ప్రదర్శన ద్వారా భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు .

# మట్టపల్లి రజకసత్రంకు నారాయణ కు సంబంధంలేదు



**హుజూర్ నగర్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** మట్టపల్లి రజకసత్రం కమిటికి, దాసరాజు నారాయణ (కాచవారిగూడెం) అనే వ్యక్తి కి సంబంధం లేదని రజక సత్రం కమిటి అధ్యక్షులు పిల్లుట్ల కృష్ణయ్య అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన రజక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల రజక కులస్తుల సమక్షంలో మట్టపల్లి రజక సత్రం కమిటిని ఎన్నుకుని ఆ కమిటీ ద్వారా సత్రం అభివృద్ధి ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దాసరాజు నారాయణ మట్టపల్లి రజక సత్రం పేరుతో నకిలీ చందా రశీదు పుస్తకాలు ముద్రించుకొని వివిధ ప్రాంతాలలో రజక కులస్తులనే కాకుండా మిగతా వేరే కులాల వారినుండి దాసరాజు నారాయణ చందాలు వసూళ్ళు చేస్తున్న విషయం మా కమిటీ దృష్టికి వచ్చింది. ఇదే విషయంలో మట్టపల్లి రజక సత్రం కమిటి సభ్యులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న దాసరాజు నారాయణ పై మఠంపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడంతో పాటు రజక కమిటి సంఘాలకు కూడా తెలియపరచి ఉన్నాము. ఉభయ తెలుగు రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలకు చెందిన రజక కులస్తులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి రజక సత్రం కమిటి సభ్యులు సట్టు నాగేశ్వరరావు, రేపాకుల కోటయ్య దుగ్గి వర్మ, పొనుగోటి కోటయ్య, రంగా, చిలకరాజు లింగయ్య, ఉల్లెందుల రమణయ్య, రేపాకుల నారాయణ, కొమర్రాజు పిచ్చయ్య, చిత్తలూరి సునీత, వడ్లానపు శ్రీనివాస్, ఇందిరాల రామకృష్ణ, ఉద్దగిరి శ్రీనివాస్, దుగ్గి ఉషశ్రీ, కొమర్రాజు అంజయ్య, పిల్లుట్ల ఆదినారాయణ, రమేష్ లు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం

**హుజూర్ నగర్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** హుజూర్ నగర్ పట్టణంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో బాల బాలికలకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించబడును అని దేవులపల్లి సుబ్రహ్మణ్య శర్మ తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ నేటి నుండి మే నెల 26వ తేదీ వరకు హుజూర్నగర్ పట్టణంలోని సాయిబాబా గుడి వెనుక ఉన్న సి రామకృష్ణ సేవా సమితి లో నాలుగవ తరగతి నుండి పదవ తరగతి వరకు బాల బాలికలకు యోగా, ధ్యానం, భగవద్గీత శ్లోకాలు, వ్యక్తిత్వ వికాసం, స్పోకెన్ ఇంగ్లీష్, నీతి శ్లోకాలు నిర్వహించబడతాయన్నారు. ప్రతిరోజు అల్పాహారం అందిస్తారన్నారు. ఆసక్తి గలవారు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకై 9440708907, 984910 3001 నెంబర్లను సంప్రదించాలన్నారు.



# కార్యదర్శి విధుల్లో నిర్లక్ష్యం, నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నాడంటూ...!

### - జిపి ఎదుట గ్రామస్తుల ఆందోళన



**దామరచర్ల, ఏప్రిల్ 25,( ప్రజాజ్యోతి ):** గ్రామ కార్యదర్శి విధుల పట్ల నిర్లక్ష్యం,నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ దామచర్ల మండలం వాడపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట శుక్రవారం గ్రామస్తులు ఆందోళననిర్వహించారు.ఈ సందర్భంగా బి ఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎండి యూసుఫ్ మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి,పారిశుధ్య సమస్య తీవ్రంగా నెలకొందన్నారు.నీటి సమస్య పరిష్కరించాలని కార్యదర్శి ని పలుమార్లు కోరినప్పటికిపట్టించుకోవడంలేదనిఆరోపించారు.ఇంటింటికి నల్లా ద్వారా అందించే మిషన్ భగీరథ నీళ్లు రాక నెలలు గడుస్తుందని, కనీసం త్రాగేందుకు కూడా నీరు లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్యదర్శి శేఖర్ బాబు పై అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవట్లేదుఅన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి కార్యదర్శిని వెంటనే సస్పెండ్చేయాలని డిమాండ్చేశారు.గ్రామానికి పక్కనే కృష్ణా నది ప్రవహిస్తున్న త్రాగునీటి సమస్య తీవ్రమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవడ్ల సుబ్బయ్య, చిట్టిపోలు సైదయ్య, తదితరులు పాల్గొన్నారు.ఈ ఆరోపణలపై గ్రామ కార్యదర్శి శేఖర్ బాబును వివరణ కోరగా వారు చెప్పిన పనులు చేయటం లేదన్న అక్కసుతో తన పైన లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, తాను ఎలాంటి అలసత్వానికి, అవినీతికి పాల్పడలేదని తెలిపారు.

# కార్యదర్శి పనితీరు బావుంది

### -కొందరు కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు
### - వాడపల్లి గ్రామస్తులు



దామరచర్ల, ఏప్రిల్ 25,( ప్రజాజ్యోతి ): బి ఆర్ఎస్ నాయకులకు అనుకూలంగా పనిచేయడం లేదని పంచాయతీ కార్యదర్శి శేఖర్ బాబు పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పొదిల శ్రీనివాస్, బత్తుల శ్రీను, బుయ్యాంకార్ దుర్గాప్రసాదులు అన్నారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా విధుల పట్ల పంచాయతీ కార్యదర్శి అంకితభావంతో పనిచేస్తున్నాడని, ఇటీవల పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ చనిపోయినప్పటికీ ఆయన స్థానంలో టెంపరరీగా డ్రైవర్ ని పెట్టి ఎప్పటికప్పుడు చెత్తను శుభ్రం చేస్తున్నారన్నారు. ప్రతిరోజు మిషన్ భగీరథ నీళ్లు గ్రామానికి వస్తున్నాయన్నారు. కొన్ని నెలలుగా పంచాయతీకి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినప్పటికీ, తన సొంత డబ్బులతో ఖర్చు చేస్తున్నాడని నిధుల దుర్వినియోగానికి తావే లేదన్నారు. కార్యదర్శి పై చేసిన ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కుర్ర బాలు నాయక్, బొడ్డు వీరస్వామి, షేక్ లాల్, చల్లా శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పహల్గామా ఉగ్రవాదుల దాడిపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి అమరవీరుల కుటుంబాలను ఆదుకొని, ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

### - ముస్లిం సంఘాలు అఖిల పక్ష పార్టీల డిమాండ్



**భువనగిరి,ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి)** కాశ్మీర్ లోని పహల్గామాలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులు,ప్రముఖులు మేధావులు ప్రజాతంత్ర వాదులు ఖండించాలని దాడికి ప్రధాన బాధ్యత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వహిస్తూ అమరులైన కుటుంబాలను ఆదుకోవాలని దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ముస్లిం సంఘాల నాయకులు, మరియు అఖిల పార్టీ ల నాయకులు అన్నారు పట్టణం లోని స్థానిక ప్రిన్స్ చౌరస్తాలో,ఉగ్రదాడి నిరసిస్తూ నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం క్యాండిల్ మార్చ్ ర్యాలీ ప్రిన్స్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది.ఈ సందర్భంగా ఇస్లాహుల్ ముస్లిమీన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ రహీం మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్,మైనారిటీ నాయకులు మాట్లాడుతూ ,దేశంలో శాంతి భద్రతలు,కాపాడవలసిన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవ హరించడం వల్ల 23 మంది పర్యాటకులు తమ ప్రాణాలు కోల్పోయారని,గతంలో కులువామా ఘటన జరిగిన సందర్భంగా అనేక కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు పాటిస్తున్నామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం దాడి జరిగిన తర్వాత,అత్యవసర సమా వేశాలు జరపడం విడ్డూరం అని వారు అన్నారు.వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను కఠినంగా శిక్షించి ఉగ్రవాదుల దాడిలో మరణించిన అమర వీరుల,కు టుంబాలను ఆదుకో వాలని వారు డిమాండ్ చేశారు.లౌకిక భారత దేశం లో హిందూ,ముస్లిం,సిక్ ఈసాయి అందరు కలిసి ఉంటున్నారని మతోన్మాద బీజేపీ ఆర్ ఎస్ ఎస్ కలిసి ఉన్న వాళ్ళను విడగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తుందని అన్నారు.అందరం కలిసి వీరిని అడ్డుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లోకాంగ్రెస్ పార్టీ,పీసీసీ కార్యదర్శి ప్రమోద్ కుమార్,మాజీ మున్సిపాలిటీ చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్వర్లు,గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ,మాజీ కౌన్సిలర్ ఈరపాక నర్సింహా బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఎండీ రఫీయొద్దీన్ గౌరీ,మైనారిటీ నాయకులు ఎండీ ఇస్తియాక్ అహ్మద్, సాజిద్,నజీర్,ఇమ్రాన్,ఇక్బాల్ చౌదరీ,గోదాం షరీఫ్ భాయ్ మౌలానా ఫెరోజ్,ఇమాద్ హష్మీఎండీ సిరాజ్,ఎండీ జలీల్ యూనుస్,ఎండీ సలావొద్దీన్ ఎండీ శానూర్ తదితరులు పాల్గొన్నారు.



# టైర్ల షాపులో చెలరేగిన మంటలు....!

### - కాలిన టైర్లు,సామాగ్రి... 10లక్షలు ఆస్తి నష్టం....!!





**మిర్యాలగూడ, ఏప్రిల్ 25,( ప్రజాజ్యోతి ):** నల్గొండ జిల్లా మిర్యాలగూడ హనుమాన్ పేట ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం సంభవించింది. స్థానికంగా ఉన్న విజయలక్ష్మి టైర్ రి ట్రేడింగ్ షాపులో నుండి ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. టైర్లు, మిషన్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. మంటలు చుట్టుపక్కలకు వ్యాపిస్తుండటం, పక్కనే రైస్ మిల్ ఉండటంతో స్థానికులుభయాందోళనకు గురయ్యారు. అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. సకాలంలో అక్కడికి చేరుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది ఫైర్ ఇంజన్ సాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.ఈ ఘటనలో ప్రాణ నష్టం జరగలేదు కానీ సుమారు 10 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని టైర్ల షాప్ యజమాని మచ్చ శ్రీనివాస్ తెలిపారు .తనకు ఎటువంటి ఇన్సూరెన్స్ లేదని ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆదుకోవాలని కోరారు. షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందా లేదా మరి ఏదైనా కారణాలు ఉన్నాయని పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# 500 ఏళ్ల నాటి చరిత్ర కలిగిన బృందావనం కూల్చివేత..




**నాంపల్లి, ఏప్రిల్ ,25 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో గాంధీజీ హైస్కూల్ సమీపంలో నిర్మించి ఉన్న 500 ఏళ్ల నాటి చరిత్ర కలిగిన బృందావనం ను డబల్ రోడ్డు పనుల అభివృద్ధికి అడ్డుగా ఉందని తొలగించారు. ఇట్టి కట్టడం ఆరు పీట్ల పొడవుతో ఎనిమిది అంచుల మందం రాళ్ళతో నిర్మించినట్లు పెద్దలు తెలిపారు.బృందావనం కాదనీ కొందరు ఇది బిందానం అని మరి కొందరు చెప్తున్నారు. అప్పట్లో పెద్ద మనుషులు ఉదయం, సాయంత్రం వేళ వచ్చి కాలక్షేపంగా కూర్చునే ముచ్చటించుకునే వాళ్ళని అంటున్నారు. దాని అడుగు బాగాన ఏమైనా పురాతన ఆనవాళ్లు లభిస్తాయని చూశారు. కానీ ఎలాంటి పురావస్తు ఆనవాళ్లు లభించలేదు. చివరగా అది బిందానమనే అధిక సంఖ్యలో ప్రజలు తెలిపారు. ఇట్టి పనులను స్థానిక మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, మాల్ మార్కెట్ కమిటీ మెంబర్ పూల యాదగిరి, కుంభం శ్రీధర్ రెడ్డి పర్యవేక్షణలో జరిగింది.వారితో పాటు పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లులను పరిశీలించిన కలెక్టర్.



**మునగాల ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి):-** మునగాల మండలం తాడువాయి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇల్లులు నిర్మాణంలో ఆ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపిక చేయగా, ఆ గ్రామంలో నిర్మించే ఇందిరమ్మ ఇల్లులను సూర్యపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పరిశీలించారు. అనంతరం ఆయన లబ్ధిదారులతోమాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజనల్ రెవిన్యూ అధికారి సూర్యనారాయణ, మునగాల మండల స్పెషల్ ఆఫీసర్ శిరీష, మండల రెవెన్యూ అధికారి వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు, మాతంగి బసవయ్య, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మే 1న మినీ రవీంద్రభారతిలో విద్యా, సామాజిక సదస్సు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 25,( ప్రజాజ్యోతి ):** మూడున్నర దశాబ్దాలుగా ఉపాధ్యాయ,విద్యార్థి, సామాజిక తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొని ఉద్యోగ విరమణ పొందుతున్న ఉపాధ్యాయుడు,కవి, రచయిత కస్తూరి ప్రభాకర్ ఈనాటి విద్యారంగ, సామాజిక సాహిత్య రంగంలోని అంశాలను విశ్లేషిస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులు పౌర సమాజం సమాజం పట్ల నిర్వర్తించవలసిన కర్తవ్యాన్ని నెరవేర్చడం కోసం ఆయన ఉద్యోగ స్ఫూర్తితో విద్యా, సామాజిక సదస్సును మే 1న మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక మినీ రవీంద్రభారతిలో నిర్వహించడం జరుగుతుందని సదస్సు నిర్వహణ కమిటీ కన్వీనర్ వేనేపల్లి పాండురంగరావు శుక్రవారం తెలిపారు. స్థానికంగా మాట్లాడు ఈ సదస్సుకు అధ్యక్షులుగా సి.డి.రవి కుమార్, గౌరవాధ్యక్షులు గా సుబ్బారావు లు వ్యవహరిస్తారన్నారు.ఈ సందర్భంగా సామాజికవేత్త డాక్టర్ రాజు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సదస్సులో ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాసిం, వీక్షణ ఎడిటర్ వేణుగోపాల్, ప్రజా గాయకులు గోరేటి వెంకన్న, విమలక్క, దేశపతి శ్రీనివాస్ సాహిత్య సామాజిక సదస్సులు వివిధ అంశాల మీద ప్రసంగిస్తారన్నారు. సామాజిక స్ఫూర్తితో జరిగే ఈ సదస్సుకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమం లో పిఆర్టియు నాయకులు యాదగిరిరెడ్డి,యూటీఎఫ్ నాయకులు జయరాజ్, డిటిఎఫ్ నాయకులు సైదులు,మైబెల్లి బిక్షమయ్య బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు రాపోలు పరమేష్,బీసీ జేఏసీ నాయకులు కోలా సైదులు, మారం శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం సైదులు ,కిరణ్మయి సరోజ ,రేఖ,దారం మల్లేష్ జె వి వి కొండల్ రెడ్డి, మాశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడుల మృతుల ఆత్మశాంతికై వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కొవొత్తులతో ర్యాలీ, నివాళి




**మిర్యాలగూడ, ఏప్రిల్ 25, ( ప్రజాజ్యోతి ):-** వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ వి 104ఎ రీజియన్-2 ఐపిసి మిట్టపల్లివిజయభాస్కరరావు, డిస్టిక్ ఇంచార్జ్ సామా శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుళ్ళ రామకృష్ణ పిలుపు మేరకు మిర్యాలగూడ పట్టణంలో జమ్మూ కాశ్మీరులో పర్యటకులపై ఏప్రిల్ 22న ఉగ్రవాద ముష్కరులు జరిపిన దాడిలో మృత్యువాత పడిన పర్యాటకుల ఆత్మకు శాంతి కలగాలని కొవొత్తులతో భారీ ర్యాలి నిర్వహించి అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఐపీసీ ఉప్పల విద్యాసాగర్, డిస్ట్రిక్ట్ ఇన్చార్జి సామా శ్రీనివాస్, ఆర్సి వెచ్చ సతీష్, ఆర్ఎస్ లకుమారపు రమేష్, జడ్సి గట్టు వెంకటేశ్వర్లు, డైమండ్ క్లబ్ మిర్యాలగూడ ప్రెసిడెంట్ పాంపాటి రామలింగయ్య, వైస్ ప్రెసిడెంట్ గట్టు వెంకటేశ్వర్లు, ట్రెజరర్ కొండూరు పరమేశ్వర్, జస్టిస్ అడ్వకేట్ ప్రెసిడెంట్ సోమ దిలీప్, కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ సోమ వెంకటేశ్వర్లు, యూత్ వాసవాంబ ప్రెసిడెంట్ సామా హర్షిణి, బాహుబలి ప్రెసిడెంట్ సరాబ్ జగదీష్, ట్రెజరర్ ఆంజనేయులు, ఓరుగంటి వెంకటేశ్వర్లు, వికెఎస్పీ ప్రెసిడెంట్ రమేష్, సెక్రెటరీ ప్రవీణ్ ట్రెజరర్ శివ, విడియాల రమేష్, ఊట్కూరు శ్రీనివాస్ వనితకు వందనం, వనిత యూత్ వాసవాంబ సభ్యులు కపుల్స్ క్లబ్ సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు, సీనియర్ సిటిజన్స్ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

**కోదాడ టౌన్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణం లోని వాసవి క్లబ్ లు రీజియన్ 8 9 ల ఆధ్వర్యంలో కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడి లో మరణించిన వారికి నివాళులు. అనంతరం రంగ థియేటర్ నుండి స్థానిక గాంధీ సెంటర్ వరకు కొవ్వొత్తు ర్యాలీ చేశారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాస రావు,ఆర్ సి బెలిదె భరత్ కుమార్,పైడిమర్రి సతీష్ ఐ పి సి లు చల్లా విజయ శేఖర్, పబ్బ గీత , లోకేష్, డీపీసీ ఇమ్మడి సతీష్ బాబు, డి పి వో బండారు శ్రీనివాస రావు,గుండా ప్రవీణ్, జల్లా జనార్ధన్ రావు,పత్తి నరేందర్ వేంపటి ప్రసాద్,వంగవీటి నాగరాజు, సైదారావ్ యాదా కిరణ్, చిట్టిప్రోలు శ్రీమన్నారాయణ పలువురు వాసవియన్స్ పాల్గొన్నారు.



# ఇంజన్లతో ఉడాయించిన ఇసుక అక్రమార్కులు




**నాలుగు ట్రక్కులు అదుపులోకి తీసుకున్న పోలీసులు,కేసు నమోదు**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 25,( ప్రజాజ్యోతి ):** మూసీలో అక్రమార్కులు జోరుగా ఇసుక తోడుతున్నారన్న సమాచారంతో పట్టుకుని ఎందుకు వెళ్లిన పోలీసులను చూసి ట్రక్కులు వదిలి... ఇంజన్లతో డ్రైవర్లు ఉడయించారు... మిగిలిన ఇసుకతో నిండిన ట్రక్కులను స్టేషన్కు తరలించిన పోలీసులు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపాడు గ్రామ శివారులోని మూసి నదిలో అక్రమంగా ఇసుక తూలకాలు జరుపుతున్నారని సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు శుక్రవారం తన సిబ్బందితో నిందితులను పట్టుకునేందుకు వెళ్లగా, పోలీసులను చూసి ఇసుక అక్రమార్కులు ఇసుక నింపున ట్రక్కులను అక్కడే విడిచి, ఇంజన్లతో పారిపోయారు. దొరికిన ర్యాలీలో ఒకదానికి నెంబర్ ఉండగా, మిగిలిన ట్రక్కులకు నెంబర్లే లేకపోవడం గమనార్హం. ఎట్టకేలకు ట్రక్కుల యజమానులను పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం దాసారం గ్రామానికి చెందిన జనార్ధన్, ఎస్ కే సైదులు, నరేందర్ లుగా గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

# అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డదారులు

## - డేటు ముగిసిన డేటా మార్చి తవ్వకాలు జరుపుతున్న కేటుగాళ్లు

**కోదాడ టౌన్, ఏప్రిల్ 25 ( ప్రజా జ్యోతి):** ఇంటి నిర్మాణానికి ,వెంచర్ వేయాలనుకున్న, రోడ్ల నిర్మాణం ఇరువైపులా లెవల్ చేయడానికి ఇలా ప్రతి అవసరానికి మట్టి మరమ్మతులు కీలకంగా మారాయి. దీంతో నిత్యవసర వస్తువుల జాబితాలో మట్టి ఒకటిగా చేరిపోయింది. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో సిమెంట్ రోడ్ల నిర్మాణాలు అంగన్వాడీ గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణాలు గృహ నిర్మాణాలకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుంది. అభివృద్ధి కార్యక్రమాలకు మట్టి తవ్వకాలకు పర్మిషన్లను కొంతమేర ఇచ్చింది ప్రభుత్వ నిబంధన ప్రకారం మట్టి తవ్వకాలు జరపాలని ఆదేశాలు జారీ చేస్తూ పర్మిషన్ లెటర్లను అందజేసింది. ఈ లెటర్ ను అందుకొని కొంతమంది మట్టి తవ్వకాలను జరుపుతున్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండలంలోని కాపుగల్లు గ్రామంలో కూడా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి మట్టి తవ్వకాలకు అధికారులు అనుమతులు ఇచ్చారు.జనవరి 16 నుంచి ఫిబ్రవరి 4 వరకు పర్మిషన్ తీసుకొని సిహెచ్ వెంకయ్య కంపెనీ పేరు తోటి పర్మిషన్





తీసుకొన్నారు. ఇక్కడే కేటుగాళ్లు తమ వంకర బుద్ధి చూపించి పర్మిషన్ లెటర్ ను జూన్ 4 వరకు ఉన్నట్లు సృష్టించి అక్రమంగా మట్టి తోలుతు ప్రభుత్వ నిబంధనలోనూ తుంగలో తొక్కారు.సమాచారం తెలుసుకున్న ఇన్చార్జ్ మైనింగ్ ఏడి విజయరామరాజు సంఘటన స్థలానికి చేరుకొని ఒక ప్రోక్లైన్ అయిదు టిప్పర్లను సీజ్ చేసినట్టు తెలిపారు.

# చీకటి బావిలో చిన్నారుల చివరి శ్వాస..

## - చిన్నారుల అర్తనాదాలకు చలించని మానవృగం
## - 6 సంవత్సరాలు గడిచిన అసువులు బాసిన ఆ బిడ్డల ఆత్మలకు శాంతి ఎన్నడో....
## - మీ ప్రాణ త్యాగాలతో అభివృద్ధి బాటలో నడిచిన హాజీపురం..




**బొమ్మలరామారం ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి)** అమాయ చిన్నారులైన శ్రావణి, మనీషా, కల్పన లను పొట్టన పెట్టుకున్న నరహంతకుడు మానవ మృగం మర్రి శ్రీనివాస్ రెడ్డిని ఉరి తీయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాదాద్రి మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, నాగినేనిపల్లి మాజీ ఎంపీటీసీ ఫక్కీర్ రాజేందర్ రెడ్డి అన్నారు. అమాయకులైన హాజీపూర్ చిన్నారులు మర్రి శ్రీనివాస్ రెడ్డి అనే మన మృగం చేతిలో ప్రాణాలు కోల్పోయి 6 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా శుక్రవారం మండలంలోని హాజీపూర్ గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి బిజెపి నాయకులు శ్రావణి, మనీషా, కల్పన ల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన చిన్నారుల అత్యాచార కేసులో





అసువులు బాసిన చిన్నారులకు ఆత్మలకు ఇంకా ఎప్పుడు శాంతి కలుగుతుందోనని అన్నారు. అభం శుభం తెలియని ముగ్గురు చిన్నారులను మర్రి శ్రీనివాస్ అనే మానవ మృగం అత్యంత కిరాతకంగా అత్యాచారం చేసి బావిలో పూడ్చి పెట్టడం దారుణమని అన్నారు.ఆనాడు హాజీపూర్ మాచన్ పల్లికి బ్రిడ్జ్ లేకపోవడంతో చీకటి బావిలో చిన్నారులు చివరి శ్వాస విడిచిన ఘటనను తలుచుకొని బాధపడ్డారు. న్యాయస్థానం హంతకుడు శ్రీనివాస్ రెడ్డిని వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేశారు. చిన్నారులు భౌతికంగా గ్రామ ప్రజలకు దూరమైన బ్రిడ్జ్ రూపంలో హాజీపూర్ గ్రామంలో వెలుగులు నింపారని అన్నారు. అమాయకులైన చిన్నారులారా మీ మరణాలతో అభివృద్ధి చెందిన హాజీపురం గ్రామం మిమ్మల్ని ఎన్నటికీ మరువదు మీ అర్తనాదాలకు చలించని ఆ మానవ మృగానికి ఉరిశిక్షనే సరి అని ఆ మృగానికి ఉరిశిక్ష పడేంత వరకు గ్రామ ప్రజలంతా పోరాటాన్ని ఆపమని అన్నా రు.ఈ కార్యక్రమంలో ఈశ్వర్ గౌడ్, బాలరాజ్ గౌడ్, జై భీమ్ రాజ్, నరసింహారెడ్డి, గుర్రం ప్రవీణ్ రెడ్డి ,టిల్లు యాదవ్ పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముగిసిన బార్ అసోసియేషన్ ఎన్నికలు

**-మరోమారు బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా సాముల రాంరెడ్డి**

**-ఎన్నికల్లో రాంరెడ్డి ప్యానల్ ఘనవిజయం**



**హుజూర్ నగర్ ఏప్రిల్ 25 ( ప్రజా జ్యోతి)** 2025-26 సంవత్సరానికి గాను హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక శుక్రవారం ముగిసిందిబార్ అసోసియేషన్ లో మొత్తం 83 మంది ఓటర్లు ఉండగా 82 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో సాముల రాంరెడ్డి తన సమీప ప్రత్యర్థి జక్కుల వీరయ్య పై 41 ఓట్ల మెజార్టీతో ఘనవిజయ౦ం సాధించారు. సాముల రాంరెడ్డికి 61 ఓట్లు రాగా జక్కుల వీరయ్యకు 20 ఓట్లు వచ్చాయి. ఒక ఓటు చెల్లుబాటు కాలేదు. ఉపాధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో జక్కుల నాగేశ్వరరావు తన సమీప ప్రత్యర్థి కుక్కడపు సైదులుపై 31 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. నాగేశ్వరరావుకు 56 ఓట్లు రాగా సైదులుకు 25 ఓట్లు వచ్చాయి. ఒక్క ఓటు చెల్లుబాటు కాలేదు. జనరల్ సెక్రెటరీ పదవికి జరిగిన ఎన్నికలలో చనగాని యాదగిరి తన సమీప ప్రత్యర్థి భూక్య నాగేశ్వరరావు పై 41 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. యాదగిరి కి 60 ఓట్లు రాగా నాగేశ్వరరా వుకు 19 ఓట్లు వచ్చాయి. 03 ఓట్లు చెల్లుబాటు కాలేదు. జాయింట్ సెక్రెటరీ పదవికి జరిగిన ఎన్నికల్లో కొట్టు సురేష్ తన సమీప ప్రత్యర్థి మద్దుల నాగేశ్వరరావు పై 49 ఓట్ల మెజార్టీ విజయం సాధించారు. సురేష్ కి 64 ఓట్లు రాగా నాగేశ్వరరావుకు 15 ఓట్లు వచ్చాయి. 03 ఓట్లు చెల్లుబాటు కాలేదు. కోశాధికారి పదవికి జరిగిన ఎన్నికలలో ఉప్పల గోపాలకృష్ణమూర్తి తన సమీప ప్రత్యర్థి నీలం విజయదుర్గపై 53 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. గోపాలకృష్ణమూర్తికి 67 ఓట్లు రాగా విజయదుర్గకు 14 ఓట్లు వచ్చాయి. ఒక ఓటు చెల్లుబాటు కాలేదు. గ్రంథాలయ కార్యదర్శి పదవికి జరిగిన ఎన్నికల్లో చిత్రం విశ్వనాథం తన సమీప ప్రత్యర్థి కొనతం శ్రీనివాసరెడ్డి పై 17 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. విశ్వనాధానికి 49 ఓట్లు దాకా శ్రీనివాస్ రెడ్డికి 32 ఓట్లు వచ్చాయి. క్రీడల మరియు సాంస్కృతిక కార్యదర్శి గొల్లగోపు నవీన్ తన సమీప ప్రత్యర్థి గుగులోతు వెంకటేష్ నాయక్ పై 63 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. మొత్తం 08 మంది కార్యవర్గ సభ్యులుగా పోటీ చేయగా ఐదుగురు గెలుపొందినట్లుగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. ధూళిపాల శ్రీనివాసరావుకు 68 ఓట్లు గొట్టే ప్రశాంత్ కు 64 ఓట్లు కమతం నాగర్జునకు 67 ఓట్లు షేక్ సైదా హుస్సేన్ కు 72 ఓట్లు చిట్టిపోలు రమేష్ కు 70 ఓట్లు బానోతు శంకర్ నాయక్ 9 ఓట్లు షేక్ మౌలాబీకి 21 ఓట్లు రామినేని వెంకటేశుకు 10 ఓట్లు లభించినట్లు ఎన్నికల అధికారులు ఎంఎస్ రాఘవరావు వట్టికూటి అంజయ్యలు ప్రకటించారు.

# నేరాలను నియంత్రించడంలో సిసి కెమెరాలు పాత్ర కీలకం...!

**- మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు.**



**దామరచర్ల,ఏప్రిల్ 25, ( ప్రజాజ్యోతి ):.** ప్రస్తుతం జరుగుతున్న నేరాలలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమని ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం దామరచర్ల కేంద్రంలోని దామరచర్ల ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలను ఉద్దేశించి సీసీ కెమెరాల పై జరిగిన అవగాహన సదస్సులో డి.ఎస్.పి రాజశేఖర్ రాజు సీఐ పీ ఎన్ డీ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దామరచర్ల మండలం లో భారీ మధ్యతరహా పరిశ్రమలు చిన్న పరిశ్రమలు ఉన్నందువల్ల ఇక్కడికి వివిధ రాష్ట్రాల కార్మికులు ఉపాధి నిమిత్తం వస్తున్నారని అలాగే ఇక్కడ నేరాల శాతం కూడా అధికంగా పెరిగిందని తెలియజేశారు. ప్రత్యేకంగా టీ కూడళ్ల వద్ద పక్కగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అందుకు దామరచర్ల కేంద్రంలోని వ్యాపారస్తులు సామాజిక సేవకులు ముందుకు రావాలని వారు వంతుగా సీసీ కెమెరాలు సహకారం అందించాలని తెలియజేశారు. దామరచర్ల లో దొంగతనాలు అధికంగా పెరిగాయని అందుకు తగ్గట్టుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు ప్రధానంగా దామరచర్లలో జానపాడు ఎక్స్ రోడ్డు వీర్లపాలెం ముత్యాలమ్మ గుడి నరసాపురం రోడ్డు ఎర్రనమ్ జాన్ పాడు పలు ఏరియాలో పక్కగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ప్రాధాన్యతను తెలుసుకోవాలని వాటిపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, దామరచర్ల వ్యాపారస్తులు నాయకులు కుందూరు వీరకోటిరెడ్డి గాజుల శ్రీనివాస్ కందుల నరసింహారెడ్డి బంటు కిరణ్ సోము సైదిరెడ్డి బాల సత్యనారాయణ గని షాహిద్ కొండారపు బ్రదర్స్ బంటు రాము వ్యాపారస్తులు వెంకట్రావు పూర్ణయ్య గాలిబ్ నాయుడు ఖాదర్ భాయ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన: శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**చిట్యాల ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** చిట్యాల మండలము ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఆరోగ్యం తో ఆసుపత్రిలో చికిత్స పొందిన పాకాల రాములమ్మ కు 40 వేల రూపాయలు,పెండంల సంధ్య 33 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయా కుటుంబ సభ్యులకు అందజేసిన తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి. ప్రతి పేదవాడికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని పేద ప్రజల అనారోగ్యం గురైనప్పుడు ఈ ముఖ్యమంత్రి సహాయనిధి ఆయా కుటుంబాలకు ఉపశమనం కలిగిస్తుందని అన్నారు. కార్యక్రమంలో పల్లపు బుద్ధుడు పట్ల జనార్ధన్ జనాపాల శ్రీను పాకాల దినేష్ మర్రి రమేష్ ఉయ్యాల నరేష్ పోలగోని శంకర్ పాకాల బాలరాజు పాకాల చిన్న బుచ్చయ్య పాకాల మల్లయ్య గంగాపురం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శుభవార్త దేవాలయ 27వ వార్షికోత్సవం



**మఠంపల్లి ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండల కేంద్రంలోని శుభవార్త దేవాలయ 27వ వార్షికోత్సవం ఫాదర్ మార్టిన్ పసల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిషప్ జోసఫ్ జయరాజ్ దివ్యబలి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఇట్టి కార్యక్రవ వానికి రాష్ట్ర నలుమూలల నుండి పలు విచారణ గురువులు,మఠ కన్యలు,విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఇట్టి కార్యక్రమంలో శుభోదయం యువజన సంఘ సభ్యులు, చర్చి కమిటీ పెద్దలు,భక్తులు పాల్గొని దేవుని దీవెనలు పొందారు.

## ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో వీధిలైట్లు అందజేత



**చండూరు ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** మన మునుగోడు ఎమ్మెల్యే గౌరవనీయులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మన బోడ%శీ%గిపర్తి గ్రామానికి ప్రభుత్వ నిధులు కాకుండా తన సొంత నిధులతో 2 లక్షల రూపాయలతో 56 వీధిలైట్లను ఇవ్వడం జరిగినది ఇట్టి లైట్లను చండూరు మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి సుజావుద్దీన్ అందజేశారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ, యువజన శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బందికి ఇచ్చారు అలాగే వాటిని తక్షణమే ఫిట్టింగ్ చేయాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి తెలియజేశారు.

## బిఆర్ఎస్ రజితోత్సవ వేడుకలకు యువత భారీగా తరలిరావాలి: తుమ్మల నాగరాజు రెడ్డి



**చిట్యాల ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి)** బిఆర్ఎస్ రజితోత్సవ పండుగకు యువత భారీగా కదిలి రావాలని బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు తుమ్మల నాగరాజు రెడ్డి అన్నారు శుక్రవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు గాను కెసిఆర్ అధ్యక్షతన రజితోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సభకు భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలిరావాలని ఈ సభ కాంగ్రెస్ ప్రభుత్వ నియంత పోకడలకు చెంపపెట్టు కావాలని ఆయన అన్నారు.